# ఘనంగా డాక్టర్ హరిప్రసాద్ జన్మదిన వేడుకలు



**అనంత పురం మే 07 నవభూమి :**పీడియాట్రిక్ సర్జన్ అబ్బా టీవీ అధినేత డాక్టర్ హరి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతపూర్ నగరంలోని సాయి నగర్ లో చిన్నారి హాస్పిటల్ లో డాక్టర్ హరిప్రసాద్ జన్మదినం సందర్భంగా కేకును కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సిమెంట్ కంపెనీ డీలర్ సుధాకర్ గౌడ్, డాక్టర్ హరిప్రసాద్ స్నేహితులు గోపి, ఆనంద్, పార్థసారథి రెడ్డి, దిలీప్, సుధాకర్ లు హరి ప్రసాద్ కు బొకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ హరి ప్రసాద్ పీడియాట్రిక్ సర్జన్ గా ఉంటూ ఎంతో మంది చిన్న పిల్లలకు ఆపరేషన్లు చేస్తూ వారి ప్రాణాలను కాపాడుతూ చిన్నపిల్లలకు మంచి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. అనంతపూర్ నగరంలో డాక్టర్ హరిప్రసాద్ ప్రముఖ వైద్యునిగా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. ఒకపక్క డాక్టర్ వృత్తిని చేస్తూ మరోపక్క అబ్బా టీవీ యూట్యూబ్ ఛానల్ ను ఏర్పాటుచేసి గత ఐదు సంవత్సరాల నుంచి తన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ప్రతిరోజు అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాలకు వెళ్లి తన టీం తో కలసి వీడియోలు చేస్తూ ఆ వీడియోలను అప్లోడ్ చేసి ప్రజలకు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా తన హాస్యంతో తన నటనతో మెప్పించడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారన్నారు. డాక్టర్ హరి ప్రసాదు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు నియామకం

### పార్టీ క్రమశిక్షణ దాటితే ఎలాంటి వాడినైనా ఉపేక్షించే పనిలేదు







**దెందులూరు మే 7 నవభూమి :**తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన మరింత ప్రతిష్ట చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా నూతనంగా పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించి గ్రామ పార్టీ కమిటీలను వేయడం జరుగుతుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబుల ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీలను నియమించే ప్రక్రియ నిర్వహిస్తున్నారు.దెందులూరు మండలం లో నూతన గ్రామ పార్టీ అధ్యక్షులను మన ప్రియతమ నాయకులు శ్రీ చింతమనేని ప్రభాకర్ సమక్షంలో మరియు దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అధ్యక్షతన పెరుగు గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు గా పావులూరి దశరథ్ రామయ్య, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి హేమ శ్రీనివాస్,చల్ల చింతలపూడి గ్రామ పార్టీ అధ్యక్షులుగా వేమన రాము గౌడ్, పార్టీ కమిటీ ని, ముప్పవరం గ్రామ పార్టీ అధ్యక్షులుగా కనికళ్ల జ్ఞానేశ్వర్ ని,,మాజీ సర్పంచ్ కె పాటేశ్వరావు.రామారావు గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులుగా దాసరి రాజుని, మేదినరావుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులుగా గారపాటి రంగయ్య ని, ఉపాధ్యక్షులు గా భాధంపూడి రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో యువనేత మోత్కూరి నాని , బొడ్డేటి మోహన్ , పెనుబోయిన మహేష్ ,లావేటి శ్రీను మోరు శ్రావణి ,ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, బొప్పన సుధ , ఉప్పలపాటి రాంప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

## సీతంపేట కాలువకు శంకుస్థాపన చేసిన ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యే చింతమనేని





**దెందులూరు మే 7 నవభూమి :**ఏలూరు జిల్లా దెందులూరు మండలంలోని రూ.77.45 లక్షల అంచనా వ్యయం చేపట్టిన సీతంపేట కాలువ మరమ్మతు పనులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లు శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఆవిష్కరించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు.తొలకరి నాటికి మరమత్తు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండలం టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుమోతుకూరి నాని బాబు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గారపాటి కొండయ్య చౌదరి, గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మహేష్ యాదవ్ గ్రామ టిడిపి అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్.పర్వతనేని రంగారావు. పార్టీ నాయకులు కూటమి సభ్యులు ప్రజా ప్రతినిధులులో పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలుగా అనుగుణంగా నీటి తీరు పన్నులు వసూలు చేయాలి

### దెందులూరు తాసిల్దార్ సుమతి గ్రామ రెవెన్యూ అధికారులకు ఆదేశం

**దెందులూరు మే 7 నవ భూమి :**గ్రామాల్లో నీటి తీరు పనులు వసూలు తప్పనిసరిగా చేయాలని గ్రామ రెవెన్యూ అధికారులను దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి ఆదేశించారు. దెందులూరు తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం గ్రామ రెవెన్యూ అధికారులతో దెందులూరు తాసిల్దార్ సుమతి సమావేశం నిర్వహించారు మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో నీటి తీరు పన్నులను వసూలు చేయాలని ప్రభుత్వ లక్ష్యాలుగా అనుగుణంగా గ్రామ రెవెన్యూ అధికారులు పనిచేయాలని తెలిపారు.




### పార్టీ అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు అందరూ

# సమష్టిగా కృషి చేయండి



దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**దెందులూరు మే 7 నవభూమి :**బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం అన్ని రకాల ప్రజల అభివృద్ధి కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు ఏర్పాటుచేసిన ఈ తెలుగుదేశం పార్టీ లాంటి మహా వృక్షాన్ని అందరూ కాపాడుకుని మరింత బలోపేతం చేయాలని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దెందులూరు మండలం మేదిన రావు పాలెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గారపాటి రంగయ్య, ఉపాధ్యక్షులుగా బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు, గ్రామ కమిటీ సభ్యులుగా పలువురు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతుకూరి నాని బాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మురళి భీష్మ కొమ్మన ప్రసాదు సిరిశోళ్ల రంగారావు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చల్ల చింతలపూడిలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా వేమన రాము గౌడ్ ను రెండోసారి ఏకగ్రీవంగా రెండోసారి కూడా ఎన్నుకున్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వర్గీయ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దేశంలోనే తొలిసారిగా నందమూరి తారక రామారావు విగ్రహానికి గుడి నిర్మించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వేమన గంగరాజు విగ్రహాన్ని ప్రారంభించి ఆయనకి పూలమాలనేసి నివాళులర్పించారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలనేసి నివాళులర్పించి గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, తిరిగి యువత నాయకులు ముమ్మడి వినయ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుమూడి రాంబాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు

# స్ఫూర్తి, వారి ఆదర్శ బాటలో నడవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, మే 07: నవభూమి :**మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తి, వారి ఆదర్శ బాటలో మనందరం నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్. పేర్కొన్నారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ.. శ్రీ అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ లో పుట్టడం అందులోనూ మన తెలుగు వాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయమని తెలిపారు.గతంలో నేను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, పార్వతీపురం వివిధ గిరిజన ప్రాంతాలలో పనిచేయడం అల్లూరి సీతారామరాజు తిరిగిన ప్రాంతాలలో సందర్శించడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు 27 సంవత్సరాలు మాత్రమే జీవించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రిటిష్ వారికి విరుద్ధంగా రెండున్నర సంవత్సరాలు బ్రిటిష్ వారు అటవీ ప్రాంతాన్ని దోపిడి చేసి అటవీ సంపదను దోచుకెళ్లే విధంగా చట్టాన్ని రూపొందించుకొని అటవీ సంపదను దోచేసే క్రమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గిరిజనుల కు అండగా ఉండి గిరిజనుల హక్కులను సాధించేదుకు కృషి చేశారని, వారు చేసిన విప్లవం స్వాతంత్ర పోరాటానికి కూడా ఒక పెద్ద నాయకుడిగా, విప్లవ వీరుడిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని కొనియాడాడు. మొదటి ప్రపంచ యుద్ధం జరిగే సమయంలో సముద్ర మార్గాన టేకు చెట్లను తీసుకెళ్లేందుకు కష్టంగా ఉన్న తరుణంలో ఎక్కడెక్కడ టేకు చెట్లు, అటవీ సంపదలు ఉన్నాయో ఆ ప్రాంతాలనుగుర్తించి వాటిని యూరప్, పశ్చిమ దేశాలకు రోడ్డు ఇతరత్రా మార్గాలలో తరలించేందుకు బ్రిటిష్ వారి ప్రయత్నంలో భాగంగా మన రాష్ట్రంలో కొన్నిచోట్ల డిపోలలో ఏర్పాటుచేసి మొదటిగా అక్కడ డిపోలకు తరలించేందుకు కొంతమంది అధికారులను నియమించి వారి ద్వారా ఆ డిపోలకు ఎక్కువ మొత్తంలో చెట్లను నరికి తరలించిన అధికారులకు పదోన్నతులు, జీతభత్యాలు పెంచడం తో అధికారులు పోటీపడి గిరి సంపదను దోచుకెళ్లే విధంగా బ్రిటిష్ వారు దోపిడీని మొదలుపెట్టారని, ఆ దోపిడీని అరికట్టేందుకు అల్లూరి సీతారామరాజు లాంటి వీరులు తయారవ్వడం జరిగిందని అన్నారు. గిరిజనులు కొండ ప్రాంతాలలో నివసించే వారిని , చెట్లు, అడవి సంపదను దైవంగా భావిస్తారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు పార్వతీపురం నుండి రంపచోడవరం వరకు నడక దారిలో వారి సహచరులతో కలసి పల్లెలలో, గ్రామసభలను ఏర్పాటు చేసి వారి హక్కుల గురించి వారికి తెలియజేసి చైతన్యవంతులు గా తయారు చేసేందుకు కృషి చేశారని, వారు చేసిన పోరాట ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వాలు గిరిజనులకు వివిధ రకాల పథకాలను ఫలాలను అందిస్తున్నాయిని తెలిపారు.ప్రకృతి లో భాగంగా గిరిజనులు ఉంటారని అటవీ సంపద వారికే చెందే విధంగా చూడాలని ఈరోజు కి కూడా భారతదేశ ప్రభుత్వం ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ నందు గిరిజనులకు అనుకూలంగా రాయడం జరిగిందని ఈరోజుకి కూడా దానిని ప్రభుత్వం అనుసరిస్తున్నదని తెలిపారు. ఇవన్నీ కూడా అల్లూరి సీతారామరాజు గారు చేసిన కృషి ఫలితంగా ప్రభుత్వాల అమలు చేస్తున్నాయని అన్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. మనందరం అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తితో వారి ఆదర్శ బాట నందు నడవాలని వెనుకబడిన కులాల వారికి తమ వంతు సహాయం సహకారం అందించాలని, తద్వారా సమాజంలో వారు మెరుగైన స్థితికి చేరుకునేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏ ఓ అలెగ్జాండర్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ట్రైబుల్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ◆ పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ◆ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు ఏలూరి
- ◆ నిబద్ధత కలిగిన నేత ఎమ్మెల్యే ఏలూరి ◆ సీఎంఆర్ చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి





**పర్చూరు, మే 7 (నవభూమి)** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సంయుక్తంగా 37 మంది లబ్ధిదారులకు రూ. 28,85,002 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునాయకత్వంలో ఆరోగ్య రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పేదలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. 2029లో కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్యం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం అధిక సంఖ్యలో సంక్షేమ పథకాలు అందిస్తోందని, రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు అందుబాటులోకి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మంత్రి కొలుసు పార్థసారథి కొనియాడారు. ఏలూరికి ప్రజల్లో విశేష ఆదరణ ఉందని, ఆయన నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తప్ప ఆయనకు వేరే ఆలోచన ఉండదని, వివాద రహితుడిగా, అభివృద్ధి కాముకుడిగా ఆయన మంచి పేరు సంపాదించారని మంత్రి పేర్కొన్నారు. ఏలూరి తెలుగుదేశం పార్టీకి నిబద్ధత కలిగిన నేత అని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని ఉన్నత ఆశయాలతో, ఎలాంటి స్వార్థం లేకుండా ఏలూరి ముందుకు తీసుకెళున్నారని మంత్రి ప్రశంసించారు.అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో మేలు చేస్తోందని అన్నారు. తమ నియోజకవర్గంలో పేదల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఇది పేదల ప్రభుత్వం, ప్రజల మంచి కోరే ప్రభుత్వం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచే ప్రభుత్వమని ఆయన అన్నారు. ఇప్పటివరకు తమ నియోజకవర్గంలోనే 730 మందికి రూ. 4 కోట్ల 65 లక్షల 54 వేల 512 విలువైన సీఎంఆర్ఎఫ్ సహాయం అందించడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

## రైతులను ఏనాడు పట్టించుకోని వైసీపీ నేతలు

### ప్రతిపక్షంలోకి రాగానే రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారు

### వైసిపి నేతలు నాటకాలు ప్రజలు గమనిస్తున్నారు

### బండారు సత్యానందరావు ఎమ్మెల్యే



**కొత్తపేట మే7 (నవభూమి):**ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రైతులు అన్యాయం జరుగుతుందని వైసీపీ నేతలు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న రిలే దీక్షలు బూటకపు దీక్షలు...రైతుల ప్రయోజనాలు కాపాడుట కోసం, ఒకపక్క ప్రభుత్వం కృషి చేస్తుంటే వైసీపీ నేతలు నాటకాలు మొదలు పెట్టారు.కోనసీమ జిల్లాలో మరొక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది , ఇందులో భాగంగా మరొక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించనుంది.. రైతుల నుండి ధాన్యం సేకరణ పరిమితిని కొద్ది రోజులు క్రితమే ప్రభుత్వం పెంచింది. ఇంకా పరిమితి పెంచి ధాన్యం కొనుగోలు చేయాలని ఇటీవలే వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కోరడం జరిగింది. రైతులను ఆదుకోవడంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుంటుంది.

## యుద్ధం గనక వస్తే ఏవిధంగా మనం ఉండాలనే దానిపై డెమో నిర్వహించిన అధికారులు








**దెందులూరు మే 7 నవభూమి:**ఏలూరు జిల్లా కలెక్టర్ సెత్రి వెల్వి ఏలూరు వారి ఆదేశముల మేరకు సివిల్ డిఫెన్సు ఎక్సేర్ సైస్ లో భాగముగా ఒక వేళ యుద్ధం వస్తే తమను తాము ఎలా రక్షించుకోవాలో ప్రజలందరికి తెలియచేయు నిమిత్తం దెందులూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అన్ని శాఖల అధికారులతో ఆర్డినేషన్ మీటింగ్ అందరు మండల లెవెల్ ఆఫీసర్స్ తోను మరియు లైన్ డిపార్టుమెంటు తో మాకు డ్రిల్ నిర్వహించారు. దెందులూరు తాసిల్దార్ల భక్ సుమతి ఎంపీడీవో శ్రీదేవి గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో మరియు పంచాయితీ సెక్రటరీ నిర్వహించడమైనది అనంతరం మోక్ డ్రిల్ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో తహసిల్దార్, దెందులూరు బి. సుమతి, శ్రీదేవి మరియు ఇతరులు పాల్గొన్నారు

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడమే భారత్ లక్ష్యం

### 'ఆపరేషన్ సిందూర్'ను స్వాగతించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్





**దెందులూరు మే 07 నవభూమి :** ప్రపంచ శాంతికి విఘాతంగా మారిన ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించడమే భారత్ లక్ష్యం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్, పిఓకే ప్రాంతంలోని ఉగ్రవాద శిబిరాలపై జరిపిన ప్రతీకార దాడిని ఎంపీ మహేష్ కుమార్ స్వాగతించారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత సైన్యం ప్రతీకార దాడి నిర్వహించిన కొన్ని గంటల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం సమావేశమై తదుపరి చర్యలపై చర్చించిందని ఎంపీ తెలిపారు. సైన్యం నిర్వహించిన ఆపరేషన్ను కేంద్ర మంత్రివర్గంతో పాటు యావత్ భారత్ జాతి ప్రశంసించిందని ఎంపీ పేర్కొన్నారు. కేబినెట్ భేటీకి ముందు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ సరిహద్దుల్లో పరిస్థితి గురించి ప్రధానికి వివరించారని ఎంపీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై సైన్యం మెరుపు దాడులు నిర్వహించడం ద్వారా ఉగ్రవాదులకు భారత్ గట్టి హెచ్చరిక జారీ చేసిందని ఎంపీ అభిప్రాయ వ్యక్తం చేశారు. అత్యంత కచ్చితత్వంతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపిందని, పాకిస్తాన్ తిరిగి దాడికి దిగితే తిప్పి కొట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఎంపీ తెలిపారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేసే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారని ఎంపీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, భారత సైన్యం అండగా ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు.

# సహకార బ్యాంకుపై సభాసంఘం




**ఒంగోలు-నవభూమి:** గత వైసీపీ ప్రభుత్వంలో పీడీసీసీ బ్యాంకు పాలన ఇష్టారీతిన సాగింది. సహకార ఎన్నికలు నిర్వహించకుండానే పీఏసీ కమిటీలతో నాటి ప్రభుత్వం పెద్ద కథనే నడిపింది. దీంతో డీసీసీబీకి పాలకమండలిగా ప్రభుత్వం నియ మించిన వారు, బ్యాంకు ఉద్యోగులు, వైసీపీ నేతలు కలిసిపోయి పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పలు ఆధారాలతో ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో విచారించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించింది. డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు నేతృత్వంలో త్రిసభ్య కమిటీని కలెక్టర్ నియమించారు. ఈ కమిటీ డీసీసీబీపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అనేక అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నట్లు నిర్ధారించారు. తదనుగుణమైన నివేదికను కలెక్టర్ అన్సారియా ప్రభుత్వానికి పంపించారు. దీనిపై సెక్షన్ 51 విచారణకు సర్కారు ఆదేశించింది. విచారణాధికారి నియామకం విషయంలో వివాదం నెలకొనడంతో 51 విచారణ ముందుకు సాగలేదు. అవినీతిపై అసెంబ్లీలో చర్చ పీడీసీసీబీలో నెలకొన్న పరిస్థితే రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని డీసీసీబీలు, పీఏసీఎస్‌లు, చివరకు అప్కాబ్‌లోనూ ఉన్నట్లు మార్చి 20న అసెంబ్లీ సమావేశాల్లో పలువురు ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. అందులో పీడీసీసీ బ్యాంకు అక్రమాలను పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర ప్రత్యేకంగా ప్రస్తా వించారు. అన్ని బ్యాంకు లపై సమగ్ర విచారణకు సభాసంఘం ఏర్పాటు చేయాలని వారంతా డిమాండ్ చేశారు. ఆ మరుసటి రోజున అందుకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేశారు. ఈనేపథ్యంలో సహకార బ్యాంకుల్లో అక్రమాలపై విచారణ కోసం సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కమిటీని నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు.

## అక్కుపల్లి గోకవరంలో వైభవంగా సోమాలమ్మ తల్లి జాతర






**దెందులూరు మే 7 నవభూమి :** ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం అక్కుపల్లి గోకవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సోమాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపబడుచున్నవి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ సోమలమ్మ అమ్మవారు చాలా మహిమగల తల్లి అని, కోరిన కోర్కెలు తీర్చే కల్పవలిగా విరాజిల్లుతూ అక్కుపల్లి గోకవరం పరిసర గ్రామాల ప్రజలను కంటికి రెప్పవలె కాపాడుతున్న కల్పతరువుని కొనియాడారు. ఈ జాతర మహోత్సవాలు 12 సంవత్సరాలకు ఒకసారి జరుపబడును అని,కాని 50 సంవత్సరాల తర్వాత అమ్మవారి జాతరను గ్రామమంతా కలిసి కట్టుగా మే నెల ఒకటో తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే ఈ జాతర మహోత్సవాలు గ్రామస్తుల సహాయసహకారాలతో జరుపబడుచున్నవని, ఈ జాతర మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ కోరారు.

## మహేశ్వర పురంల మేరీమాత టవర్ ప్రతిష్ట మహోత్సవం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్






**దెందులూరు మే 7 నవభూమి :** దెందులూరు నియోజకవర్గంలోని ఏలూరు రూరల్ మండలం మహేశ్వర పురం గ్రామంలోని కొల్లేటి నిష్కలంక హృదయ మేరీ మాత టవర్ మరియు ప్రతిష్ట మహోత్సవంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ కి ఏలూరు రూరల్ మండల కూటమి నాయకులు, గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు..లిఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ నిష్కలంక హృదయ మేరీ మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని కోరుతూ ప్రార్థన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరు నాగరాజు , క్లస్టర్ ఇంచార్జ్ నేతల రవి గారు, సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత్ దెబ్బ రుచిఎలా ఉంటుందో పాక్‌కు చూపించారు

### ఆపరేషన్ సింధూర్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం


### దేశంలో ప్రతి ఒక్క పౌరుడి మద్దతు ప్రధాని మోదీకి ఉంది



**అనంతపురం మే07 నవభూమి :** భారత్ దెబ్బ కొడితే ఎలా ఉంటుందో.. ఇప్పుడు పాకిస్తాన్ కు బాగా తెలిసి వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆపరేష్ సింధూర్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఎంతో ఆనందంతో పాటు గర్వంగా కూడా ఉందన్నారు. పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్ దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపిందన్నారు. ఎక్కడా పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రమూకల స్థావరాలపైనే గురి పెట్టడం మన దేశ సైనికులకున్న విలువలను ప్రపంచానికి చాటి చెప్పినట్టైందన్నారు. అను నిత్యం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఎంతో మందిని భారత్ మీద ఉసిగొల్పి పాకిస్థాన్ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. అందుకే ప్రధాన మంత్రి మోదీ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉగ్రమూకలను ఏరివేసే వరకు భారత సైన్యం విశ్రమించకూడదని దేశం మొత్తం మీ వెంట ఉందన్నారు. ఇందుకోసం ప్రధాన మంత్రి మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఎన్డీయే కూటమి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దేశ ప్రజలందరి మద్దతు ఉంటుందన్నారు. ఆపరేషన్ సింధూర్ ని విజయవంతమైన నేపథ్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సెల్యూట్ చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి వేడుకలు

**మాడుగుల మే 7 నవభూమి :** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన్యం జ్యోతి సేవా సంఘం అధ్యక్షుడు మండల సతీష్ ఆధ్వర్యం లో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకట రాజారాం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రం సమరం లో బ్రిటిష్ వాళ్ళను ఎలా మట్టుబెట్టారో వివరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు , ఆటో యునియన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత

◆ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

◆ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం, మే 07 నవభూమి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈనెల 09వ తేదీన ముఖ్యమంత్రి ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేయనున్నారు. ఈనేపథ్యంలో బుధవారం ఛాయపురం గ్రామ పరిసరాలలో పర్యటించే ప్రదేశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపీఎస్ మరియు ఎస్.ఎస్.జి ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనుల ప్రదేశాలు, సభా వేదిక ప్రదేశాన్ని , చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ను వెంటనే సిద్ధం చేయాలని, మార్కింగ్ ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని, అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించేందుకు అవసరమైన గదిని ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో గురువారం మధ్యాహ్నంలోగా పనులన్నీ పూర్తి అయి సిద్ధంగా ఉండాలన్నారు. కాలువ వెడల్పు చేస్తే ఎలా ఉంటుంది, పనులు చేయకముందు ఎలా ఉంటుంది అనేది స్పష్టంగా తెలిసేలా పనులు చేయాలన్నారు. కాలువలో నీరు ఉండరాదని, చాలా వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాట్లను పూర్తిచేయాలని, సభలోకి విఐపిలు, ప్రజలు వచ్చిపోయేందుకు అవసరమైన దారులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద కంప చెట్లను తొలగించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక, తదితర ప్రాంతాలో ఏఎస్-ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిఎంఓ కార్యాలయం అధికారులు దినేష్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అధికారులు (ఐ.ఎస్.డబ్ల్యూ.ఓ), ఏఎస్పి రమణమూర్తి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, హెచ్ఎన్ఎస్-ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణచౌదరి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు

**బాపట్ల - నవభూమి :** విపత్తు నిర్వహణ పై తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు చూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సూర్యలంక లోని ఎయిర్ బేస్ స్టేషన్ లో అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించిన నేపథ్యంలో రాబోయే విపత్తు పై తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ , సూర్యలంక ఎయిర్ బెస్ స్టేషన్ సెక్షన్ ఆఫీసర్ రాబోయే విపత్తు గురించి సమాలోచన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సూర్యలంక ఎయిర్ బేస్ స్టేషన్ కేటగిరి 2 పరిధిలోకి రాదని తెలిపారు. ఇక్కడ నుండి ఎటువంటి మిస్సైల్ దాడులు, ఆపరేషన్లు నిర్వహించ డం లేదని ఆయన తెలిపారు. పాకిస్తాన్ నుండి మిస్సైల్ ప్రయోగించినప్పుడు సూర్యలంక ఎయిర్ బేస్ అధికారులు రాడార్ ద్వారా 200 కిలోమీటర్ల దూరం నుండి వాటిని పసిగట్టి పోలీసు వారికి సైరన్ ద్వారా ముందుగా హెచ్చరిక జారీ చేస్తారని తెలిపారు. ఆ హెచ్చరికలు వచ్చినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తగు జాగ్రత్తలు తీసు కోవాలని ఆయన అధికారులకు సూచించారు. విపత్తు నివారణకు సంబంధించి కలెక్టరేట్ పరిధిలో ఒక కంట్రోల్ రూమ్, పోలీస్ శాఖ పరిధిలో మరొక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయ బడుతుందని అన్నారు. సెల్ ఫోన్ టవర్లు విధ్వంసం అయ్యే పరిస్థితులు కారణంగా కలెక్టరేట్, పోలీసు , ఎయిర్ బేస్ స్టేషన్ వారితో అనుసంధానం చేయబడే ల్యాండ్ లైన్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారుజిల్లాలో రిజర్వాయర్లు, డ్యాములు, రైల్వే లైన్లు ఏమైనా విధ్వంసం జరిగినప్పుడు వాటి ప్రత్యామ్నాయాలు గురించి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. పట్టణాలపై బాంబు దాడి జరిగినప్పుడు ప్రజలను ఏ విధంగా అప్రమత్తం చేయాలి అనే విషయం మాక్ డ్రిల్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ , ప్రైవేటు పరిధిలో ఆసుపత్రుల వివరములు, పడకల వివరములను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కి ఆయన సూచించారు. అగ్నిమాపక శాఖ వారు భవనములు విధ్వంసంకు గురైనప్పుడు ఆ భావనములలోని ప్రజలను ఏ విధంగా సురక్షితంగా తీసుకురావాలి వాటికి సంబంధించిన పరికరాల వివరము లను పోలీస్ వారి సహకారంతో సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. రవాణా శాఖ వారు అందుబాటుల గల ప్రొక్లైన్లు, టిప్పర్ల సమాచారాన్ని సేకరించి అందు బాటులో ఉంచు కోవాలని అన్నారు. విద్యుత్ , త్రాగునీటి సరఫరాల పునరుద్ధరణ పై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయా అధికారులకు సూచించారు. విపత్తును సమ ర్థవంతంగా ఎదు ర్కోవడానికి అధికారులు ముందస్తు ప్రణాళికల తో సంసిద్ధం అవ్వాల ని కలెక్టర్ అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ దూడి, అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.


## బాపట్ల జిల్లాలో "మాక్ డ్రిల్"



జిల్లా ఎస్పీ తుషార్ దూడి

**బాపట్ల-నవభూమి :** భారత్ పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్నందున సంక్షోభ సమయంలో పౌరులు తమను తాము ఏవిధంగా కాపాడుకోవాలో అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఐఏఎస్, జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ లు సూర్యలంకలో జిల్లా అధికారులకు మాక్ డ్రిల్ నిర్వహణ పై దిశానిర్దేశం చేశారు. వారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ సారథ్యంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది సంయుక్తంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ లో భాగంగా రైల్వే స్టేషన్ లో అగంతకులు దాడులకు పాల్పడుతున్నారనే సమాచారంతో పోలీస్ యంత్రాంగం ఇతర శాఖల అధికారులు సిబ్బంది రైల్వే స్టేషన్ కు చేరుకొని తనిఖీలు నిర్వహించారు. ఆగంతుకుల దాడులలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ లో వైద్యశాలకు తరలించడం జరిగింది. దాడులు జరిగే సమయంలో ప్రయాణికులను అప్రమత్తం చేసి సురక్షితమైన ప్రదేశాలకు తరలించారు. దాడులు జరిగే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించు విధానం పై ప్రయాణికులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం భరత్ పాక్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులలో శత్రుదేశాల ఆగంతకులు దాడులకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా అనుకోని ప్రదేశంలో ఆగంతకులు దాడులకు పాల్పడితే జిల్లాలోని అన్ని శాఖలు సంయుక్తంగా విధులు నిర్వహించి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగకుండా తీసుకోవలసిన చర్యల గురించి, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు ఏవిధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి అను విషయాల గురించి పౌరులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లాలోని బాపట్ల రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. బుధవారం ఉదయం 7:30 గంటల సమయంలో సూర్యలంకలో జిల్లా అధికారులకు మాక్ డ్రిల్ నిర్వహణ పై తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. 11:00 గంటలకు అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ ఆధ్వర్యంలో బాపట్ల రైల్వే స్టేషన్ లో జిల్లా అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. ఏదైన అనుకోని విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలకు అండగా వుంటూ రక్షణ కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీల ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్ లో ఇద్దరు అగంతకులు దాడులకు పాల్పడుతున్నారని రాబడిన సమాచారం మేరకు పోలీస్, ఫైర్, రైల్వే, రెవెన్యూ, వైద్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది సంయుక్తంగా పదినిమిషాల వ్యవధిలోనే రైల్వే స్టేషన్ కు చేరుకుని తనిఖీలు చేయడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికులను సురక్షితమైన ప్రదేశానికి తరలించడం జరిగిందన్నారు. గాయపడిన వారికి వైద్యుల సహాయంతో ప్రథమ చికిత్స అందించి హాస్పటల్ కు తరలించడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని విపత్తు వస్తే అన్ని శాఖలు కలిసికట్టుగా ఏ విధంగా విధులు నిర్వహించాలి అనే దానిని దృష్టిలో ఉంచుకొని మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని విపత్తు ఎదురైనప్పుడు ప్రజలు అధైర్య పడవద్దని ప్రజలకు సహాయం అందించడానికి జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఆర్డీవో గ్లోరియా, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ లు మౌలుద్దీన్, శ్రీకాంత్, రైల్వే, వైద్య, అగ్నిమాపక ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుకు అండగా వైఎస్ఆర్సిపి రిలే నిరహార దీక్షలో పాల్గొన్న నేతలు



**కొత్తపేట మే7 నవభూమి:** ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ అమలాపురం కలెక్టర్ గారి కార్యాలయం రోడ్లో వంటెద్దు వెంకన్న నాయుడు గారి కాంప్లెక్స్ వద్ద డా బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో హాజరైన వైఎస్ఆర్సిపి నేతలు తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ గారు , ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు గారు , కుడిపూడి సూర్యనారాయణ గారు , బొమ్మి ఇజ్రాయిల్ గారు , పొన్నాడ సతీష్ గారు , గొల్లపల్లి సూర్యారావు గారు , గన్నవరపు శ్రీనివాస్ గారు , పిల్లి సూర్య ప్రకాష్ గారు ,పినిపే శ్రీకాంత్ గారు , ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ గారు , అమలాపురం మాజీ ఎంపీ పండు రవీంద్ర బాబు గారు, మున్సిపాలిటీ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్లు, వస్తువుల పంపిణీ

### దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్



**కొత్తపట్నం, మే 7 (నవభూమి)** దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తపట్నం మండలం మొటుమాల గ్రామంలోని శ్రీ భగవాన్ మహర్షి వృద్ధుల ఆశ్రమంలోని 50 మంది వృద్ధులకు పండ్లు మరియు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబ్ మాట్లాడుతూ, తమ దోస్తీ ఫౌండేషన్ ఎల్లప్పుడూ వృద్ధులు, పేద విద్యార్థులు, అనాథలు మరియు నిరుపేదల వెన్నంటి ఉంటుందని హామీ ఇచ్చారు. సమాజంలో అండలేని వారికి సహాయం చేయడమే తమ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు దోస్తీ ఫౌండేషన్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి మాత పంచలోహ విగ్రహం విరాళం








**మాడుగుల మే 7 నవభూమి :** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారికి వాసవి కన్యకా పరమేశ్వరి పంచలోహ విగ్రహాన్ని విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పుట్టా నారాయణమూర్తి పరమేశ్వరి దంపతులు వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యం లో 5 కేజీల వాసవి కన్యకా పరమేశ్వరి పంచలోహ విగ్రహాన్ని విరాళంగా అందజేశారు. పంచలోహ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్ళి వేణుగోపాల స్వామి వారి ఆలయం లో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ , వనితా క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నియామక ఉత్తర్వులను అందజేసిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ

**అనంతపురం మే 07 నవభూమి :** పంచాయితీ రాజ్ వ్యవస్థలో పరిపాలనాధికారులుగా, విస్తరణాధికారులుగా పనిచేస్తూ యం.పి.డి.ఓ లుగా పదోన్నతులు పొందిన పదిహేను (అనంతపురము జిల్లా-5, శ్రీ సత్య సాయి జిల్లా-10, మొత్తం-15) మంది అధికారులకు, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ కార్యాలయంలోని వారి చాంబర్ నందు స్థల నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పదోన్నతులు పొందిన ఉద్యోగులకు అభినందనలను తెలియజేసి, వారు మరింత భాధ్యతగా విధులు నిర్వర్తించాలని వ్యవస్థకు మంచిపేరు తీసుకురావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకట సుబ్బయ్య ఎస్టాబ్లిష్మెంట్ సిబ్బంది ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖరీఫ్ నాటికి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సాగునీటి కాలువలు సిద్ధం

**శ్రీకాకుళం– నవభూమి:**రానున్న ఖరీఫ్ నాటికి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సాగునీటి కాలువలను సిద్ధం చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదేశించారు. నగరంలోని ఎస్ఈ కార్యాలయంలో ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెగ్యులర్, ఆర్ఎంసీ, బైరిదేశి గెడ్డ పనులపై ఆరా తీశారు. చెక్ డ్యామ్‌లు, ఇతర పనులు కూడా ఎంజీఎన్ఇఆర్ఎస్ నిధులతో చేపట్టాలని సూచించారు. సాగునీటి సంఘాల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టాలని, రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అరవల రవీంద్ర, సాగునీటి సంఘాల చైర్మన్లు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.అంగన్‌వాడీలతో మెరుగైన సేవలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మరిన్ని మెరుగైన సేవలను అందించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. నగరంలోని ఐసీడీఎస్ కేంద్రంలో మంగళవారం ఆయన అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి. ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గార పరిధిలో 57, శ్రీకాకుళం అర్బన్‌లో 176 భవనాల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# సాహితీ వేదికపై ముగ్గురు మహనీయుల స్మరణ



**బాపట్ల, మే 7 (నవభూమి):**సాహితీ భారతి ఆధ్వర్యంలో జమేదారు పేటలో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి, రవీంద్రనాథ్ ఠాగూర్ 164వ జయంతి మరియు ఆచార్య ఆత్రేయ 104వ జయంతి సభ ఘనంగా జరిగింది. ప్రముఖ సాహితీవేత్త అబ్దుల్ ఖాదర్ జీలాని అధ్యక్షత వహించిన ఈ సభలో పలువురు సాహితీవేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ సాహితీ రంగంలో నోబెల్బ హుమతి సాధించి భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటారని కొనియాడారు. ఆయన రచించిన"గీతాంజలి" కావ్య సంపుటి భగవంతుని ఉనికిని ప్రపంచానికి తెలియజేసిందని ఆయన అన్నారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ ఆచార్య ఆత్రేయను మనసు కవిగా అభివర్ణించారు. ఆయన దాదాపు 477 చిత్రాలకు 1600లకు పైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకులను సాహితీ సాగరంలో ముంచెత్తారని ఆయన పేర్కొన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్రం కోసం నవ్వుతూ ప్రాణాలర్పించిన గొప్ప వీరుడని కొనియాడారు. సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఆయన గడగడలాడించారని ఆయన వివరించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఆత్రేయ కేవలం పాటలే కాకుండా 150కి పైగా చిత్రాలకు సంభాషణలు కూడా రాసి తెలుగు ప్రేక్షకులను అలరించారని తెలిపారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ ఠాగూర్ భారత జాతీయ గీతంతో పాటు బంగ్లాదేశ్ జాతీయ గీతాన్ని కూడా రచించి విశ్వకవిగా గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కాళీదాసు తదితరులు కూడా ప్రసంగించారు. ముగ్గురు మహనీయుల జీవితాలను, వారి యొక్క సాహిత్య మరియు పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# నిడమర్రు మండలం దళిత సేన అధ్యక్షులుగా పెదపాటి ఏసురత్నం

## నియమించిన దళిత సేనవ్యవస్థాపకఅధ్యక్షులు జజ్జువరపు రవి ప్రకాష్



**దెందులూరు మే 7 నవభూమి** :దళిత సేన రాష్ట్ర కార్యాలయం ఏలూరులో జరిగిన సమావేశంలో ఏలూరు జిల్లా నిడమర్రు మండలం దళిత సేన అధ్యక్షులుగా సీనియర్ దళిత నాయకులు బడుగు బలహీన వర్గాల పక్షాన పని చేసే పెదపాటిఏసురత్నం నీ నియమించి నియమాక పత్రాన్ని అందించిన దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జజ్జువరపు రవి ప్రకాష్.ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల హక్కులకై వారి సంక్షేమంకై నిజాయితీగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల-నవభూమి :**మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 లో విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించి, పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో నివాసం ఉన్నారని, అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడని, అతని వీరోచిత సాహసకృత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులను ఇచ్చారన్నారు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు.. 1924 మే 7న శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారని తెలిపారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్మరించుకోవడం ఎంతో గర్వంగా వున్నదన్నారు. గొప్ప వ్యక్తుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకొని సమాజంలో జరిగే అన్యాయాలను ఎదిరించి మంచివైపు నిలబడాలన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలను అదుపు చేయడానికి పోలీస్ వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మన్యం వీరుడు ఘన నివాళి



**బాపట్ల – నవభూమి :** స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి , జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్.

# లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మే 07 : నవభూమి :**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలోనున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయా శాఖల జిల్లా అధికారులతో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమానికి గ్రామస్తులు, కార్యకర్తలు, ఆయకట్టుదారులు, అందరూ కలిసి 3,000 మంది హాజరయ్యేలా చూడాలని, ఇందుకోసం మొబులైజేషన్ చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, అన్నిచోట్ల శుభ్రంగా ఉండాలని, ఎక్కడ ప్లాస్టిక్ పేపర్లు ఉండకుండా చూసుకోవాలని డిపిఓని ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద షామియానా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా వేదిక సభ వద్ద ప్రతి బ్లాక్ లోను ఒక విఆర్ఓ ఉండాలన్నారు. వీఐపీలకు భోజనం ఏర్పాటు, కార్యక్రమానికి హాజరయ్యే అధికారులకు, పోలీసులకు, గ్రామస్తులకు భోజనం ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక గది, సీఎం కార్యదర్శికి ఒక గది ఏర్పాటు చేయాలని, అక్కడ స్నాక్స్, నీళ్లు, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. మెనూ చక్కగా ఉండాలని, అందరికీ మంచి భోజనం అందజేయాలన్నారు. బంగారు కుంటుంభంకు సంబంధించిన లబ్ధిదారుల గుర్తింపును పూర్తి చేయాలని, వారికి జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభం గురించి అవగాహన కల్పించాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్పంచ్, ఎంపీడీవోను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కూడా గుర్తించాలన్నారు. వాహనాల పార్కింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలన్నారు.అనంతరం ఛాయాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పర్యటించి, జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభంకు సంబంధించి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీశారు. గ్రామంలోని మహేశ్వరి, కె.బాలు, బోయ రాఘవ, టి.రంగనాయకులు ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులు, ఆదాయ వనరులు, వృత్తి, భూమి, ఎలాంటి లబ్ధి పొందారు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం కావాలని కోరుకుంటున్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బంగారు కుంటుంభంకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎల్డివోలు లలితబాయి, విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డ్వామా పిడి సలీమ్ భాష, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శత్రువుల దాడి హెచ్చరికల నేపథ్యంలో

# అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలి

**బాపట్ల –నవభూమి :**శత్రువుల దాడి హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల జిల్లాలో మాక్ డ్రిల్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం యుద్ధం ప్రకటించిన నేపథ్యంలో రాబోయే విపత్తుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, భారత త్రివిధ దళాలకు సంబంధించిన దళాధిపతులు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాల అధిపతులు, విపత్తు నిర్వహణ పర్యవేక్షణ అధికారులతో అత్యవసర వీక్షణ సమావేశం బుధవారం నిర్వహించారు. ఏ క్షణంలోనైనా శత్రువుల దాడి జరిగే అవకాశం ఉందని ప్రమాద హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు. విపత్తు పరిస్థితులు ఏర్పడితే పౌరులకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉండే వనరులను వినియోగించడం, లేనిచోట వనరులు సమకూర్చే అంశాలపై అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. శత్రువుల దాడిలో సాధారణ పౌరుల ప్రాణాలకు ఎలాంటి నష్టం జరగకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రణాళిక రూపొందించ్చామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు. వైమానిక దళం అధికారులతో సూర్యలంక, రైల్వే స్టేషన్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించిన అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు. ప్రజలకు తక్షణమే వైద్య సహాయం ఎలా అందించాలి, ఏదైనా ప్రమాదం జరిగితే తక్షణమే ఏం చర్యలు తీసుకోవాలనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ఒకవేళ రైల్వేస్టేషన్, రహదారులు, చెరువులపై దాడి జరిగితే తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ఆకస్మికంగా వచ్చే విపత్తును ఎదుర్కోవడానికి సంసిద్ధం అయ్యామన్నారు. వాయిసేన అధికారులతో కలిసి మాక్ డ్రిల్ చేసి పరిస్థితులను అంచనావేశామన్నారు. అత్యవసరంగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించామన్నారు. పౌరులను కాపాడటానికి ముందస్తు జాగ్రత్త చర్యలు, విపత్తు జరిగితే ఆ ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై అన్ని చర్యలకు సిద్ధం అయ్యామన్నారు.శత్రువుల దాడి హెచ్చరికల నేపథ్యంలో సూర్యలంక సముద్రమార్గం వద్ద నిరంతర నిఘా మరింత పెంచామని సూర్యలంక వాయిస్ సేన సిడిఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలిపారు. జిల్లా కలెక్టర్, అధికారులతో సమావేశమై సమన్వయంతో చేపట్టాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ఇప్పటికే మాక్ డ్రిల్ సమర్థంగా నిర్వహించామన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా విపత్తు నిర్వహణ, పర్యవేక్షణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు మంజూరు చేయని ఆర్థిక శాఖ

**భీమవరం–నవభూమి :**పంట కాలువల్లో నీటి సరఫరా నిలిచిపోయింది. వేసవిలో కాల్వలు, డ్రెయిన్‌లకు మరమ్మతు పనులు చేపట్టాలి. ప్రభుత్వానికి ఏనాడో ప్రతిపాదనలు పంపారు. పశ్చిమ డెల్టా పరిధిలో వేసవి మరమ్మతులకు రూ.40 కోట్లు అవసరమని అంచనా వేశారు. ప్రణాళికలు రూపొందించారు. నీటి సంఘాలు ఏర్పడడంతో రైతుల్లోనూ ఆశలు చిగురించాయి. కాలువలు ప్రక్షాళన జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ ఏడాది రైతుల ఆశలు తల్లకిందులయ్యే పరిస్థితి కనిపిస్తోంది. జిల్లా జలవనరుల శాఖ అధికారులు పంపిన ప్రతిపాదనలు ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అక్కడ క్లియరెన్స్ అయితేనే నిధులు మంజూరవుతాయి. ఒక దశలో ప్రతిపాదనలను ఆర్థిక శాఖ తిరస్కరించింది. ప్రతిపాదనల విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ఆమోదం పొందేలా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పనుల నిర్వహణకు కాలాతీతమైంది. ఈ ఏడాది ఎండలు అధికంగా ఉన్నాయి. వాతావరణ శాఖ ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. అదే జరిగితే మంచినీటి చెరువుల్లో నీరు అడుగంటిపోనుంది. జూన్ మొదటి వారంలోనే మళ్లీ కాలువలకు నీటిని విడుదల చేయాల్సి ఉంటుంది. ఇటువంటి లెక్కలు వేసుకుని జలవనరుల శాఖఅధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. నెల రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ఆలోగా కాలువలు, డ్రెయిన్‌లలో పూడిక తీయాలి. గుర్రపుడెక్క, తూడు, కర్రనాచు తొలగించాలి. గట్లు బలహీనంగా ఉన్నచోట పటిష్టం చేయాలి. లేదంటే గండ్లు పడి పంట పొలాలు ముంపుబారిన పడే ప్రమాదం ఉంది. గడచిన ఖరీఫ్‌లో గండ్లతో అధిక నష్టం వాటిల్లింది. మరోవైపు డ్రెయిన్‌లు ఎగదన్ని పంట పొలాలు ముంపుబారిన పడ్డాయి. వేసవిలో పనులు చేపడితే ముంపు నుంచి గట్టెక్కవచ్చని అంతా అభిప్రాయపడ్డారు.నీటి సంఘాల్లోనూ నిరుత్సాహంవేసవి పనులు చేపట్టడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆ ప్రభావం రైతులపై పడుతోంది. రెండు రోజులపాటు వర్షాలు కురిస్తే పొలాలు నీట మునుగుతున్నాయి. నారుమళ్లు దెబ్బతింటున్నాయి. లేదంటే నాట్లు కుళ్లిపోతున్నాయి. గడచిన ఖరీఫ్‌లో రైతులు ఇలాంటి ఇబ్బందులే పడ్డారు, రెండు పర్యాయాలు పంటకు నష్టం వాటిల్లింది. డ్రెయిన్‌లు, కాలువలు పూడుకుపోవడంతో కొద్దిపాటి వర్షాలకు డ్రెయిన్‌లు ఎగదన్నుతున్నాయి. జలవనరుల శాఖ ఈ విషయాన్ని గుర్తించింది. పనులు చేపట్టాలని ముందుగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పశ్చిమ డెల్టా పరిధిలో కాలువలు, డ్రెయిన్‌ల మరమ్మత్తుల కోసం రూ.40 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీటి సంఘాలను ఏర్పాటు చేయడంతో రైతుల్లోనూ ఉత్సాహం నెలకొంది. నీటి సంఘాల ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కాలువులు, డ్రెయిన్‌లలో సమస్యలను గుర్తించారు. అధికారులకు వివరాలు సమర్పించారు. పనుల అవసరాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండడంతో నీటి సంఘాల్లోనూ నిరుత్సాహం నెలకొంది.నెల రోజులే గడువు వేసవిలో పనులు చేపట్టడానికి నెల రోజులు మాత్రమే గడువు ఉంది. జూన్ మొదటివారంలో కాలువలకు నీటిని విడుదల చేయనున్నారు. వేసవి పనులకు మే నెల కీలకం. ప్రభుత్వ స్థాయిలో నిధులు మంజూరు చేస్తే పనులు కేటాయిస్తారు. నామినేషన్ పద్ధతిలో పనులు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. వాస్తవానికి రూ.10 లక్షలపైన పనులు అయితే టెండర్‌లు పిలవాలి. లేదంటే నీటి సంఘాల ద్వారా నామినేషన్ పద్ధతిలో చేస్తారు. ప్రస్తుతం నిధులు మంజూరు చేసినా సరే టెండర్‌లు పిలిచే అవకాశం లేదు. అంత సమయం లేదు. స్వల్పకాలిక టెండర్లు పిలిచినా వారం రోజుల సమయం పడుతుంది. అయినా సరే టెండర్లు ఖరారవుతాయన్న భరోసా లేదు. కాంట్రాక్టర్‌లకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో జలవనరుల శాఖ పనులుంటేనే హడలి పోడుతున్నారు. దీంతో నీటి సంఘాల ద్వారానే పనులు చేయించాలని అధికారులు యోచిస్తున్నారు. ఈసారి నామినేషన్‌లోనే పనులు చేపడితే వేగవంతంగా పూర్తవుతాయన్న నమ్మకంతో అధికారులు వేచి చూస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తేనే అది సాధ్యపడుతుంది. లేదంటే ఈ వేసవిలోనూ పనులు అయ్యే అవకాశం లేదు. మళ్లీ ఖరీఫ్‌లో రైతులకు కష్టాలు తప్పవు. నీటి సంఘాలు ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తున్నాయి. ఇప్పుడు పభుత్వ నిర్ణయంపైనే వేసవి పనులు ఆధారపడి ఉన్నాయి.



# పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోనే నదుల అనుసంధానం

**పోలవరం–నవభూమి :**పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోనే నదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం చుడతామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలిసి పోలవరం ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. తొలుత పోలవరం చేరుకున్న మంత్రికి ట్రైకార్ చైర్మన్, ఎమ్మెల్యే, స్థానిక టీడీపీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టులో బట్రస్ డ్యాం, డయాఫ్రంవాల్, గ్యాప్%–%2 ప్రాంతాల్లో జరుగుతున్న పనుల ప్రగతిని పరిశీలించారు. సంబంధిత వివరాలను సీఈ నరసింహమూర్తి మెగా సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంగర సతీశ్, బావర్ ఇంజనీర్ హసన్ మంత్రికి వివరించారు. ప్రాజెక్టు కార్యాలయంలో అంతర్జాతీయ విదేశీ నిపుణులు రిచర్డ్ డొనెల్లీ, సీన్ హించ్ బెర్గర్, జియాన్ ఫ్రాన్స్‌కో డి సిక్కో, డేవిడ్ బి.పాల్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. విదేశీ నిపుణులతో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పోలవరంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, 2027 నాటికి పోలవరం పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని నిపుణులను కోరారు. అనంతరం నిపుణుల బృందానికి శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి 15 రోజుల కు ఒకసారి సచివాలయంలో ప్రాజెక్టు పురోగతిపై సీఎం సమీక్షిస్తున్నారని అందుకే పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇంజనీరింగ్ చీఫ్ ఎం.వెంక టేశ్వరరావు, పీపీఏ కార్యదర్శి ఎం.రఘురాం, అధికారులు సరబ్జిత్ సింగ్ భక్షి, రాకేష్‌తోతేజ, అశ్వనీకుమార్ వర్మ, పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజును ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయనందు మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా మాట్లాడుతూబీ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. అల్లూరి సీతారామరాజు ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తి గా తీసుకొని అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మయ్య, డిప్యూటీ ఇంజనీరింగ్ కృష్ణరెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ జబ్బర్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కరుణ పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్స్ పోస్టింగ్‌లో మాజీ సైనికులకు రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలి

## తాండ్ర సాంబశివరావు





**బాపట్ల – నవభూమి** : డి ఎస్ సి నోటిఫికేషన్ లో మాజీ సైనికులకు రెండు శాతం రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలు చేయాలని ఉపాధ్యాయుల బదిలీల విషయంలో మాజీ సైనికులకు , సైనికుల భార్యలకు గతంలో చేసినట్లే ప్రిఫరెన్షియల్ కేటగిరి కింద బదిలీలు చేపట్టాలి అని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అమరావతిలో రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు నీ కలిసి వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే స్పందించి మాజీ సైనికుల సమస్యల గురించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకు వెళ్తాను అని హామీ ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గం ఉగ్రదాడిని నిరసిస్తూ, మంగళవారం రాత్రి భారతీయ సైనిక దళాలు పాకిస్తాన్ పై చేసిన మెరుపుదాడులు గురించి ప్రత్యేకంగా చర్చించి, ఇక ముందు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే ప్రతి చర్యలలోనూ మాజీ సైనికులు భాగస్తులు కావటానికి సిద్ధంగా ఉన్నాము అని అదే విధంగా సైనిక శిక్షణలలో ప్రావీణ్యత పొందిన మాజీ సైనికులుగా మాక్ డ్రిల్ లాంటి విషయాలలో పోలీసు వారికి కానీ లేక యుద్ధం సంభవిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు గాని మద్దతుగా నిలబడటానికి సిద్ధంగా ఉన్నాము అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క కమిటీ తరుపున రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడికి అంగీకార పత్రాన్ని అందించారు. అనంతరం మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామ రాజు, ఐ ఏ ఎస్ ను కూడా మర్యాదపూర్వకంగా కలిసి, విద్యాశాఖ పరిధిలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న డి ఎస్ సి నోటిఫికేషన్ లో రెండు శాతం రిజర్వేషన్ల , ప్రిఫరెన్షియల్ కేటగిరి కింద బదిలీల విషయాలపై చర్చించి తగిన విధంగా న్యాయం చేయాలని అభ్యర్థించటం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్, గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, కోశాధికారి ఉమామహేశ్వరరావు , సీనియర్ మాజీ సైనికులు గుంటూరు జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కె గోవిందరావు లు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి

## మంత్రి కొలుసు పార్థసారథి





**బాపట్ల – నవభూమి :** ప్రజల సంక్షేమ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఇంఛార్జి మంత్రి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన నగదును బాధిత కుటుంబాలకు పర్చూరు శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో బుధవారం చెక్కుల రూపంలో జిల్లా ఇంఛార్జి మంత్రి పార్థసారథి, శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా అందజేశారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని జిల్లా ఇంఛార్జి మంత్రి పార్థసారథి చెప్పారు. పర్చూరు నియోజకవర్గంలోని వివిధ కారణాలతో అనారోగ్యానికి గురైన 43 మంది బాధితులు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావును కలిసి అభ్యర్థించారన్నారు. పర్చూరు శాసనసభ్యుల సిఫార్సులను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తక్షణమే సీఎం సహాయ నిధి నుంచి రూ.28.85 లక్షల నిధులను విడుదల చేశారన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారంతా వెంటనే కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వారి కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో విత్తనాలు అందించాలి



**శ్రీకాకుళం-నవభూమి :** రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో వి త్తనాలు అందేలా చర్య లు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్క ర్ అధికారులను ఆదేశిం చారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సాగునీటి సరఫరా, విత్తనాల పంపిణీ వంటి అంశాలపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి సర ఫరాలో ఎటువంటి అంతరాయం ఉండరాదని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ గ్రామ, వార్డు సచివాలయాల పరిశుభ్రత, సచివాలయ ఉద్యోగుల పనితీరు, మత్స్య, పశుసంవర్ధక శాఖ ల పనితీరు, రహదారుల నిర్మాణం, భూవివా దాల పరిష్కారం, పాఠశాలల్లో మౌలిక వసతు లు, ఆసుపత్రులలో ఔషధాల లభ్యత వంటి అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్య పనులను ప్రతిరోజు ఉదయం 6 గంటలకు ప్రారంరభిం చాలని సూచించారు. మత్స్యశాఖ చేపల పెంపకంపై, పశు సంవర్ధక శాఖ పశువుల వ్యా క్సినేషన్ కార్డుల పంపిణీపై సమగ్ర నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్య, వైద్యారోగ్య శాఖల పనితీరుపై కలెక్టర్ ఆరా తీశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, తాగు నీరు, టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ వనరుల వినియోగంలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. పనుల్లో ఆలస్యానికి తావు ఇవ్వొద్దన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సమస్యలపై స్పందించిన విద్యా శాఖ కమిషనర్‌కు ధన్యవాదాలు

### తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** అమరావతిలోని విద్యా భవన్ లో విద్యా శాఖ కమిషనర్ శ్రీ విజయ రామ రాజు ను కలిసి ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన డి ఎస్ సి 2025 నోటిఫికేషన్ లో మాజీ సైనికులకు రెండు శాతం రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలు చేయాలని మరియు ఉపాధ్యాయుల బదిలీల విషయంలో ప్రిఫరెంషియల్ కేటగిరి కింద బదిలీలు చేపట్టాలి అని కోరుతున్న మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. మాజీ సైనికులు దేశానికి అందించిన సేవలను దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా హారిజాంటల్ రోస్టర్ విధానంలో రెండు శాతం రిజర్వేషన్ లు అమలు అయ్యేవిదంగా చూస్తానని. టీచర్స్ పోస్టింగ్ విషయంలో కూడా ప్రిఫరెన్సియల్ కేటగిరీకి అనుకూలంగా పాయింట్లు జత చేయిస్తాను అని విద్యాశాఖ కమిషనర్ హామీ ఇవ్వటం సంతోష దాయకం అని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్ , గౌరవాధ్యక్షులు అన్నే రామారావు లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి



**అమలాపురం . మే7. నవభూమి ప్రతినిధి :**మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకేసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో అమలాపురం ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న సీతారామ రాజు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మరియు చత్రపతి శివాజీ స్ఫూర్తితో భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ పేరుతో టెర్రరిస్టుల స్థావరాలపై దాడి చేసి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ పై దాడికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. పాకిస్తాన్ లో టెర్రరిస్టుల స్థావరాలపై దాడి చేసి విజయవంతం చేసినందుకు ఇండియన్ ఆర్మీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా బీసీ సెల్ మాజీ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు పేరి శర్మ, పట్టణ కార్యదర్శి ముల్లేటి వెంకటేశ్వరరావు, విప్పర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు : విన్నకోట సురేష్

**బాపట్ల - నవభూమి :** గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడి సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి తన ప్రాణాలను సైతం అర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నారు.విప్లవ జ్యోతి, మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ కొనియాడారు.బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. విశాఖ జిల్లా పాంద్రంగి లో 1897 జులై 4 న అల్లూరి సీతారామరాజు జన్మించారని వారి స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు ప్రాంతమని సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధ్యమని నమ్మి తన ప్రాణాలను సైతం అర్పించిన మహాయోధులు అల్లూరు సీతారామరాజు అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షనురగిలించడంలో అల్లూరి సీతారామరాజు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో అల్లూరి పోరాటపటిమ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. భరతమాతను దాస్య శృంఖలాల నుంచి విముక్తి చేసేందుకు ఉద్యమ బాట పట్టి, బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించారని గుర్తుచేశారు. భారతదేశంలో గిరిజనుల అణచివేతను వ్యతిరేకించిన అల్లూరి, విప్లవ జ్వాలను తగిలించి, బ్రిటిష్ వారు చేస్తున్న దోపిడీపై గిరిజన ప్రజలలోచైతన్యం కలిగించడంలో ప్రత్యేక కృషి చేశారని మహా పోరాటయోధుడని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తి గా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, జనసేన నాయకులు పసుపులేటి మహేష్, విష్ణు మొలకల చంద్రమోహన్, తిరుమలశెట్టి సాగర్, చిలకల సురేంద్ర, దాసరి వినోద్, కంచర్లపల్లి నరేంద్ర, పడమటి ధర్మారావు గౌడ్, సాయిన రాంబాబు, దండుప్రోలు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



### ఏపీపీఎస్సీ అవకతవకలపై

# ఏ2గా ఉన్న మధుసూధన్ అరెస్టు

**నవభూమి :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జరిగిన అవకతవకల కేసులో ఏ2గా ఉన్న మధుసూధన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ధాత్రి మధు రిమాండ్ రిపోర్టు అనేక ఆసక్తికర విషయాలను వెలుగులోకి తీసుకొచ్చింది. మధుసూధన్‌పై ఐపీసీ సెక్షన్లు 409, 420, 477 ఏ, 120 బీ/డబ్ల్యూ 34 కింద కేసులు నమోదయ్యాయి. %ూూూజ% కార్యదర్శి రాజబాబు ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. 2018 డిసెంబర్ 31న వివిధ గ్రూప్-1 సర్వీసులలో 169 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. పరీక్షల తర్వాత 9,579 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ ప్రక్రియలో మధుసూధన్, అప్పటి %ూూూజ% కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులుతో తనకు ఎప్పటి నుంచో పరిచయం ఉందని పేర్కొన్నాడు. ఆ క్రమంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా పత్రాల మాన్యువల్ మూల్యాంకనం గురించి చర్చించేందుకు మధు ఆంజనేయులును కలిశాడు.రహస్య ఆపరేషన్2021 డిసెంబర్ 3న మధుసూధన్ వర్క్ ఆర్డర్ అందుకున్నప్పటికీ, అసలు మాన్యువల్ మూల్యాంకనం జరగదని తర్వాత తెలిసింది. గతంలో ఇవ్వబడిన డిజిటల్ మూల్యాంకన మార్కులను మాన్యువల్ మూల్యాంకనం ముసుగులో %ావీ=% షీట్లలో మ్యాప్ చేయాలని ఆంజనేయులు సూచించారు. ఈ రహస్య ఆపరేషన్‌ను ఆంజనేయులు ఆమోదించినట్లు సుబ్బయ్య మధుకు తెలిపాడు. ఆ క్రమంలో భవిష్యత్తులో ప్రభుత్వ కాంట్రాక్టులు కోల్పోయే ప్రమాదం ఉందని సుబ్బయ్య అనుమానం వ్యక్తం చేశాడు. ఈ భయంతో మ్యాపింగ్ పని కోసం సుబ్బయ్య 66 మందిని నియమించుకున్నాడు.సమాధాన పత్రాలనుఅందుకోసం నుంచి మధుసూధన్ మొత్తం రూ. 1,14,32,312/- చెల్లింపు అందుకున్నాడు. ఇందులో హైలాండ్‌కు రూ. 20.06 లక్షలు, నియమించబడిన సిబ్బందికి రూ. 10.3 లక్షలు, ఇతర లాజిస్టిక్స్ కోసం దాదాపు రూ. 25 లక్షలు నగదుగా చెల్లించాడు. ఆంజనేయులు సుబ్బయ్యతో పాటు పలువురు అధికారులతో సమావేశం నిర్వహించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం, సమాధాన పత్రాలను మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి ఉందని, కానీ ప్రస్తుత విధానానికి విరుద్ధంగా ప్రైవేట్ స్థలంలో ఒక ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా ఈ ప్రక్రియ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని ఐదుగురు అధికారులు వ్యతిరేకించారు. అయినప్పటికీ, ఎలాంటి పరిణామాలైనా తానే బాధ్యత వహిస్తానని ఆంజనేయులు తెలిపారు.మూల్యాంకనం గురించితర్వాత, కాన్ఫిడెన్షియల్ విభాగంలో పనిచేసే అన్ని సభ్యులు, సహాయక సిబ్బందితో మరో సమావేశం ఏర్పాటు చేశారు. సుబ్బయ్య ద్వారా మధుసూధన్‌ను పిలిపించి, ఈ బాధ్యతను అప్పగించారు. 2018 గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష సమాధాన పత్రాల మాన్యువల్ మూల్యాంకనం గురించి సుబ్బయ్య మధుకు వివరించి, ఆ



ప్రక్రియను అమలు చేశాడు. ఈ చర్యలను రిమాండ్ రిపోర్టులో ప్రభుత్వ ఉద్యోగి చేసిన నేరపూరిత నమ్మక ద్రోహం, మోసంగా దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. అధికారిక రికార్డులను తారుమారు చేయడం కూడా ఈ కుట్రలో భాగమేనని వెల్లడించారు.ప్రైవేట్ లిమిటెడ్‌కు2021 నవంబర్ 27 నుంచి 2022 ఫిబ్రవరి 19 వరకు సీతారామాంజనేయులు కార్యదర్శిగా ఉన్న సమయంలో రెగ్యులర్ ఛైర్మన్ లేరు. ఈ సమయంలో మాన్యువల్ మూల్యాంకనాన్ని హైలాండ్ రిసార్ట్స్‌లో నిర్వహించేందుకు కామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారు. డిసెంబర్ 2021లో సమాధాన పత్రాలను అక్కడికి తరలించి, 2022 ఫిబ్రవరి వరకు ఉంచారు. 2022 జనవరి 1న, మూల్యాంకనం చివరి దశలో ఉందని కార్యదర్శి ప్రకటించారు. 2022 ఫిబ్రవరి 16న కామ్‌సైన్ మీడియాకు రూ. 1.14 కోట్ల చెల్లింపు జరిగింది.సమీక్ష తర్వాత.. 2022 ఫిబ్రవరి 19న బాధ్యతలు స్వీకరించిన కొత్త %ూూూజ% ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ మూల్యాంకన ప్రక్రియను సమీక్షించారు. ఆయన కొత్త %ావీ=% షీట్లను అమర్చి, వాటిని సమాధాన పత్రాలకు జత చేసి, అధికారిక ప్రదేశాలలో %జజుఎ% నిఘాలో మాన్యువల్ మూల్యాంకనాన్ని నిర్వహించారు. ఈ ప్రక్రియ ఆధారంగా తుది ఫలితాలు, ఎంపిక జాబితా రూపొందించబడింది. ప్రాథమిక సాక్ష్యాల సేకరణ తర్వాత, మధుసూధన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు %ూూూజ%లో జరిగిన అవకతవకలను, అధికారుల కుట్రను వెలుగులోకి తెచ్చింది. మాన్యువల్ మూల్యాంకనం పేరుతో జరిగిన ఈ మోసం, ప్రభుత్వ రికార్డుల తారుమారు, నమ్మక ద్రోహం వంటి ఆరోపణలతో మధుసూధన్‌పై కేసు నమోదైంది.

# విషం చిమ్మిన రాత్రికి ఐదేళ్లు

**గోపాలపట్నం-నవభూమి :**ఐదేళ్ల క్రితం ఇదే రోజున (2020 మే 7) నగరంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది. గోపాలపట్నం సమీపానున్న ఎల్జీ పాలిమర్స్ నుంచి స్టైరిన్ అనే వాయువు లీకై 15 మంది (అదేరోజు 12 మంది, ఆ తరువాత ముగ్గురు) మృతిచెందారు. వందలాది మంది ఆస్పత్రి పాలయ్యారు. వేలాది మంది ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇళ్లు వదిలి పరుగులు తీశారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని మూడు రోజులపాటు నగరవాసులకు కంటి మీద కునుకు లేదు. ఐదేళ్లైనా నేటికీ ఆ దుర్ఘటన గుర్తొస్తే వెంకటాపురంతో పాటు ఫ్యాక్టరీ సమీపానున్న నందమూరి నగర్, వెంకటాద్రి గార్డెన్స్, జనతా కాలనీ, పద్మనాభ నగర్, ఎస్సీ, బీసీ కాలనీలు, కంపరపాలెం కాలనీల ప్రజలు భయకంపితులు అవుతుంటారు.నేటికీ అందని పరిహారంవిషవాయువు కారణంగా మృతిచెందిన వారికి రూ.కోటి చొప్పున, ఇబ్బందిపడిన సుమారు 20 వేల మందికి రూ.10 వేలు చొప్పున ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. అయితే ప్రమాదం జరిగినరోజు మృతిచెందిన 12 మందికి రూ.కోటి చొప్పున పరిహారం అందినా, ఆ తరువాత వారం వ్యవధిలో చనిపోయిన ముగ్గురికి సంబంధించి సాయం అందలేదు. అలాగే వెంకటాపురం గ్రామానికి చెందిన 180 మందికి నేటికీ రూ.10 వేల పరిహారం అందలేదు.నివేదికలు బుట్టదాఖలుప్రమాద నేపథ్యంలో నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూషన్ (నీరీ) సంస్థ ఈ ప్రాంతంలో పర్యావరణం, భూగర్భ జలాలు, వాయుకాలుష్య తీవ్రత తదితర అంశాలపై పరిశోధన చేసింది. అదేవిధంగా నలుగురు వైద్యుల బృందం సుదీర్ఘ పరిశోధన జరిపి ప్రమాదం జరిగిన ప్రదేశంలో చేపట్టాల్సిన చర్యలపై అనేక సూచనలు చేసింది. స్టైరిన్ ప్రభావం వల్ల ప్రజలకు సుదీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున తరచూ పరీక్షలు నిర్వహిస్తూ, వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని పేర్కొంది. అయితే సహాయక చర్యలపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు.నీరుగారిన ఆస్పత్రి నిర్మాణం ప్రతిపాదనబాధితులకు దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణుల పరిశోధనలో తేలింది. ఈ క్రమంలో వెంకటాపురం గ్రామంలో



మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని గత ప్రభుత్వంలో నేతలు హామీ ఇచ్చినా నెరవేరలేదు.కూటమి అధికారంలోకి వచ్చాక...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిత్తూరులోని శ్రీసిటీలో ఎల్జీ కెమికల్స్ సంస్థ పునఃప్రారంభమైంది. అందులో వెంకటాపురం గ్రామానికి చెందిన సుమారు 20 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. దీంతో పాటు ఎల్జీ బాధితులకు సుమారు రూ.60 కోట్లు పరిహారం అందేశారు.బాధితులకు పరిహారం అందజేయాలిఎన్.శ్రీనివాసరావు, బాధితుల సంఘ కార్యదర్శి ఎల్జీ విషవాయువు ఘటనలో బాధితులకు పరిహారం అందించడంలో గత ప్రభుత్వం విఫలమైంది. గ్రామంలోని బాధితులను విస్మరించి రాజకీయ లబ్ధి కోసం గోపాలపట్నంలోని పలు ప్రాంతాల వారికి పరిహారం అందజేశారు. ప్రస్తుతం ఘటన జరిగిన ఐదేళ్లు గడిచినా గ్రామానికి చెందిన 38 కుటుంబాలకు చెందిన 180 మందికి ఇంకా పరిహారం అందలేదు. ఆ రూ.10 వేలతో పాటు ఇటీవల ఎల్జీ సంస్థ అందించిన ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు అందజేయాలి.అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.ఇల్లపు లక్ష్మి, వెంకటాపురం గ్రామంవిషవాయువు లీకేజీ జరిగిన సమయంలో మా కుటుంబ సభ్యులంతా మూర్ఛపోయి కొన ఊపిరితో ఆస్పత్రిలో చేరాము. నేటికీ అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఎల్జీ పాలిమర్స్ బాధితులకు ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చినా కార్పొరేట్ ఆస్పత్రుల్లో పూర్తిగా ఉచిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి.

# సంస్థపై నెలకు రూ.50 లక్షల భారం

**విశాఖపట్నం-నవభూమి :**అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థ (ఆర్ఈసీఎస్) ఉద్యోగులకు పే రివిజన్ కమిషన్-2022 జీతాలు వర్తింపజేయడానికి మూడు కోట్ల రూపాయలకు డీల్ కుదిరిందని విశ్వసనీయ సమాచారం. ఇందులో స్థానిక నాయకులు వారి వాటా తీసుకొని, మిగిలిన మొత్తం జిల్లా, ఈపీడీసీఎల్ అధికారులకు ఇచ్చేలా ఒప్పందం జరిగిందని చెబుతున్నారు. ఈ నిర్ణయం అమలు చేయడం వల్ల అనకాపల్లి ఆర్ఈసీఎస్‌పై నెలకు రూ.50 లక్షల భారం పడుతుంది. 2022 నుంచి పెరిగిన జీతాల బకాయిలు ఇస్తే మరో రూ.20 కోట్లు ఖజానా నుంచి చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగులు తమకు పెరిగిన ఆరు నెలల జీతం వదులుకోవడానికి సిద్ధపడి ఈ ఒప్పందం చేసుకున్నారని తెలిసింది.ఆర్ఈసీఎస్‌లో ఉద్యోగుల నియామకానికి ఎటువంటి నియమ నిబంధనలు పాటించడం లేదు. రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి చెందిన వారిని ఉద్యోగులుగా తీసుకుంటున్నారు. ఈపీడీసీఎల్ విద్యుత్‌ను యూనిట్ రూ.1.50 చొప్పున సరఫరా చేస్తోంది. దానిని సొసైటీ ఐదు రూపాయల చొప్పున అమ్మి ఆ లాభాలను సొసైటీ ఖాతాలో వేసి, జీతాలు, ఖర్చులు కింద చూపించి లాభపడుతోంది. ఇలా కొన్ని దశాబ్దాలుగా నడుస్తోంది. వీరు నిధులను దుర్వినియోగం చేస్తున్నారని గుర్తించి ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కఠిన చర్యలు చేపట్టింది. ప్రభుత్వం కూడా ఈ సొసైటీల కొనసాగింపునకు రెన్యువల్ చేయకుండా ఆపేసింది. ఈ నేపథ్యంలో అనకాపల్లి సొసైటీని ఈపీడీసీఎల్‌కు అప్పగించారు.సొసైటీలో శాశ్వత ఉద్యోగులు 120 మంది, కాంట్రాక్టు పే వర్కర్లు (తాత్కాలికం) 492 మంది ఉన్నారు. అవసరాలకు మించి ఉద్యోగులను నియమించారని విద్యుత్ నియంత్రణ మండలి ఇంతకు ముందే గుర్తించింది. ఇప్పుడు ఈపీడీసీఎల్ అధికారులు 120 మందికే పీఆర్సీ అమలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పీఆర్సీ వర్తిస్తుంది. సొసైటీకి వర్తించదు. ఆ ఉద్యోగులను ఈపీడీసీఎల్ విలీనం కూడా చేసుకోలేదు. అయినా అనకాపల్లి జిల్లా ఎస్ఈ సిఫారసు చేశారని ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం పెరిగిన జీతాలు ఇచ్చేసింది. ఇక్కడ అత్యంత కీలకమైన అధికారి ఒకరు ఉన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్. ఆమె ఆర్ఈసీఎస్‌కు పర్సన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. సొసైటీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా ఆమె ఆమోదించాలి. అలాగే ఎస్ఈ ఇన్‌ఛార్జి ఎండీగా వ్యవహరిస్తున్నారు. ఆయన కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. గతంలో ఎండీ అక్రమాలకు పాల్పడినందునే ఆయన్ను సస్పెండ్ చేశారు. గతంలో సొసైటీ పాలకమండలి పీఆర్సీకి ఏ విధంగా తీర్మానం చేసేదో అలాగే తామూ చేసి జీతాలు పెంచామని ఆ జిల్లా అధికారులు చెబుతున్నారు. పాలక మండలి ఇప్పుడు లేదు. ఇవి ఆర్థిక వ్యవహారాలు. ప్రభుత్వ ఆమోదం ఉండాలి. ఒకవేళ పీఆర్సీ ఇవ్వాలనుకుంటే సహకార శాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపాలి. అక్కడి నుంచి వచ్చే నిర్ణయానికి కట్టుబడి ఉండాలి. సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 62 ఏళ్లకు పెంచడం కుదరదని కమిషనర్ చెబితే అంతా మిన్నకున్నారు. ఇప్పుడు కూడా అలాగే కమిషనర్ నిర్ణయం కోరాల్సి ఉంది. కానీ అటువంటిదేమీ లేకుండానే రాజకీయ ఒతిళ్లకు లొంగి పీఆర్సీ వర్తింపజేసేశారు. దీనిపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది.

## అల్లూరి ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



**బాపట్ల-నవభూమి :**అల్లూరి సీతారామరాజు ఏ ఆశయం కోసం పోరాడారో నేటి యువత ఆ ఆశయాల కోసం పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. మన్యం ప్రజల కోసం తన జీవితాన్ని అర్పించిన గొప్ప త్యాగశీలి అల్లూరి అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు లో ఉన్న అయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులపై తిరుగు బావుట ఎగరేసిన మన్యం పులి అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు.దేశంలో బ్రిటిష్ తెల్లదొరల దోపిడీని వ్యతిరేకిస్తూ, ఆదివాసీ గిరిజనులలో చైతన్యం నింపి గొప్ప పోరాటాలు నడిపిన మహాయోధుడు అల్లూరి అని పేర్కొన్నారు.మన్యం పోరాటం విప్లవోద్యమాల్లో నిలిచి ఉంటుందన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో జన్మించి అటవీ ప్రాంతాలలో తిరుగుతూ మన్యం ప్రజలను ఉత్తేజపరుస్తూ చైతన్య స్ఫూర్తి నింపిన మహనీయుడు అల్లూరి అన్నారు. చిన్నతనంలోనే దళిత, గిరిజన ప్రజల హక్కుల కోసం, భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అతి చిన్న వయసులోనే తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం, కష్ట జీవుల కోసం, తెల్ల దొరల నుండి బానిసలుగా బ్రతుకుతున్న హరిజన గిరిజన పేద బడుగు హక్కులు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయడు అల్లూరి అని కొనియాడారు.నేటి యువత అల్లూరి వంటి మహనీయుని జీవిత చరిత్ర తెలుసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసినప్పుడే అల్లూరి త్యాగానికి అర్థం ఉంటుందన్నారు.?బలహీన వర్గాల ప్రజల బానిస సంకెళ్లు తెంచి, బ్రిటిష్ సామ్రాజ్యంపై పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన మన్యం వీరుడుకి ఘన నివాళి



**బాపట్ల - నవభూమి :** మన్యం ప్రజల గుండెల్లో విప్లవ జ్యోతులు రగిలించి, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్ ఉన్నా అల్లూరి సీతారా మరాజు విగ్రహానికి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, క్షత్రియ సేవా సంఘం సభ్యులతో కలసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లా డుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో అలుపెర గని పోరాటం జరిపి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప మహనీ యులు అల్లూరి సీతారామరాజు అన్నారు.స్వాతంత్ర పోరాటంలో ఆయుధాలు చేపట్టి బ్రిటిష్ వారికి వ్యతిరే కంగా ఆంధ్రప్రదేశ్ అడవుల్లో గెరిల్లా యుద్ధానికి నాయకత్వం వహించి వారిని తరిమి కొట్టారన్నారు. బ్రిటిష్ పాల నకు వ్యతిరేకంగా 19వ శతాబ్దంలో ప్రారంభంలో అలు పెరగని పోరాటం జరిపి మన్యం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. మన్యం యువతకు నాయకత్వం వహిస్తూ సైనిక వ్యూహా లు అమలు చేస్తూ పెద్ద ఎత్తున గిరిజన బిడ్డ లను సైనికులుగా తీర్చిదిద్ది స్వాతంత్ర పోరా టంలో వారిని భాగస్వాములుగా చేశారన్నారు.తెల్ల దొరల పాలిట సింహస్వప్నమై స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరి వదిలిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు కాకర్లమూడి భాస్కర్ రాజు,సభ్యులు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లం సరోజిని మందపాటి ఆంధ్రియ , కూచిపూరీరీడి శ్యామ్ స్సుందర్ దగ్గు మల్లి రాణి, టిడిపి సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీటీసీ కాగిత నాగభూషణ కుమారి, బీమా కోటేశ్వరరావు, శ్రీనివాస్ కుమార్ అల్లం గోపికృష్ణ, క్షామిశెట్టి సాయిబాబు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేను పకడ్బందీగా చేపట్టాలి: సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఎమ్మిగనూరు, మే 07 (నవభూమి ):** రీ సర్వేను పకడ్బందీగా చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. బుధవారం నందవరం మండలం ముగతి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ను పరిశీలించారు. పైలట్ ప్రాజెక్టుగా రెండు వ విభాగం లో ఎన్నికైన సందర్భంగా గ్రామంలో రీ సర్వే సంబంధించిన ప్రక్రియ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ముగతి గ్రామంలో జరుగుతున్న రిసర్వేపై ప్రధాన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని నందవరం తహసిల్దార్ శ్రీనివాసులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, రీ సర్వే ఉప తహశీల్దారు మహేష్, రెవెన్యూ సిబ్బంది వీఆర్వో చక్రవర్తి, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

